ప్రజాశక్తి

ఆదివారం 10 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

తీవ్ర ఉద్రిక్తత

❁ చంద్రబాబు అరెస్టుపై టిడిపి నిరసనలు ❁ నేతల గృహ నిర్బంధం, అరెస్టు ❁ తెల్లవారుజాము నుంచే రోడ్లపై పోలీసు బందోబస్తు ❁ కోర్టుకు వెళ్లే రోడ్డు మూసివేత ❁ పలుచోట్ల సిఎం దిష్టిబొమ్మ దహనం ❁ 144 సెక్షన్ విధింపు

ఇబ్రహీంపట్నంలో

విజయవాడ అశోక్‌నగర్‌లో

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, యంత్రాంగం

టిడిపి అధినేత చంద్రబాబును సిఐడి పోలీసులు అరెస్టు చేయడంతో శనివారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆ పార్టీ శ్రేణులు రోడ్లపైకి వచ్చిన ఆందోళనలు నిర్వహించాయి. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ఆయా జిల్లాల్లో ముఖ్యనేతలను గృహ నిర్బంధంలో ఉంచారు. పలుచోట్ల బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడ నగరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం అర్ధ రాత్రి సమయంలోనే చంద్రబాబు అరెస్ట్ ముదస్తు సమచారం పోలీసులుకు అందడంతో భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరింప చేయాలని నిర్ణయించారు. శనివారం తెల్లవారు జాము నుంచే రహదారులు, ప్రధాన కూడళ్లల్లో బందోబస్తులకు చర్యలు తీసుకున్నారు. నగరంలో 144 సెక్షన్ విధించారు. బెంజి సర్కిల్, పటమట, మహానాడు జంక్షన్, విద్యాధరపురం, మొఘల్‌రాజపురం, క్రీస్తురాజుపురం, ఒన్‌టౌన్, గుణదల, రామవరప్పాడు వంటి పలు చోట్ల పోలీసులను మోహరింప చేశారు. మాజీ మంత్రి దేవినేని ఉమాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను భవానీపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చంద్రబాబు అరెస్ట్‌పై విజయవాడ ఎంపి కేశినేని మండిపడ్డారు. టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఆయన రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రికి లేఖలు రాశారు. విజయవాడ కోర్టు

మైలవరంలో వాగ్వాదం

విజయవాడ కోర్టు వద్ద పోలీసు బందోబస్తు

వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చంద్రబాబును విజయవాడ ఏసిబి కోర్టులో హాజరు పరచనున్న నేపథ్యంలో నగరం నలుమూలల నుంచి సిటీ కోర్టు కాంప్లెక్స్ వద్దకు పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు చేరుకున్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై భగ్గుమన్న టిడిపి మహిళా కార్యకర్తలు సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు చుట్టు ఉన్న రహదారులపై బ్యారీకేడ్లు ఏర్పాటు చేశారు. కోర్డు రోడ్డును మూసి వేశారు. వాహనాల రాకపోకలను నిలిపి వేశారు. ఆంధ్రా హాస్పటిల్ రోడ్డు నుంచి కోర్టు కెళ్లే రూట్‌ను కూడా బ్యారీకేడ్లు అడ్డంగా పెట్టారు. పిడబ్ల్యూజి గ్రౌండ్‌కు, స్టేట్ గెస్ట్ హౌస్‌కు మధ్యలో ఉన్న రాజ్‌భవన్‌కు వెళ్లే రోడ్డును కూడా బ్లాక్ చేశారు. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో సిఎం జగన్ దిష్టిబొమ్మను (మిగతా 6లో)

గుడివాడలో నిరసన

విజయవాడ బస్టాండ్‌లో నిలిచిన బస్సులు

ఆర్‌టిసి బస్సులు నిలిపివేత

- **తీవ్ర ఇక్కట్లకు గురైన ప్రయాణీకులు**
- **దశలవారీగా పునరుద్ధరణ**
- **మళ్లీ రాత్రి సమయంలో రద్దు**

ప్రజాశక్తి - విజయవాడ : స్కిల్ డవలప్‌మెంట్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబును శనివారం పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో ఆర్‌టిసి బస్సులను అధికారులు నిలిపివేశారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. అయితే ఉదయం 10.10 గంటల తర్వాత రూరల్ సర్వీసులను, విజయవాడ నగరంలో మధ్యాహ్నం 1 గంట తర్వాత ఆర్టీసీ సర్వీసులను అధికారులు పునరుద్ధరించారు. అరెస్టు విషయం తెలియడంతో ఆర్‌టిసి ప్రధాన కార్యాలయం, విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ ప్రాంతాలకు పోలీసులు పెద్దఎత్తున తరలి వచ్చారు. కృష్ణలంక సిఐ దుర్గాప్రసాద్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. సుమారు 200లకుపైగా ఆర్‌టిసి సర్వీసులు గంటల తరబడి నిలిచిపోవడంతో హైదరాబాద్, బెంగళూరు, తదితర సుదూరు ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణీకులతోపాటు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు ఇబ్బందులు పడ్డారు. చేసేది లేక ఆటోలు, కారులు, ఇతర ప్రైవేటు వాహనాల్లో అధిక ఛార్జీలు చెల్లించి తమ తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. కొంతమంది ప్రయాణీకులు బస్టాండ్‌లోనే గంటల (మిగతా 6లో)

మేరీమాత ఊరేగింపు దృశ్యం

గుణదల మాత శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

శిలాఫలకం, సావనీర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుణదల (లూర్థు) మాత పుణ్యక్షేత్ర శతాబ్ది ఉత్సవాలు శనివారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ ఎం.గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు జెండాను ఆవిష్కరించి 100 వసంతాల వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. శతాబ్ది ఉత్సవాల పుణ్యక్షేత్ర సంక్షిప్త శిలాఫలకాన్ని బిషప్ రాజారావు ఆవిష్కరించారు. శాంతికి చిహ్నంగా బిషప్ రాజారావు, మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ తదితర గురువులు తెల్లటి పావురాలను ఆకాశంలోకి ఎగురవేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన లూర్థు మాత స్వరూపాన్ని వేలాది మంది నడుమ పుణ్యక్షేత్రం ప్రధాన రహదారి (మిగతా 6లో)

సనాతన ధర్మం ముసుగులో

విద్వేషాలను రగిల్చేవారిని అడ్డుకోవాలి

'భావప్రకటన స్వేచ్ఛకు ఏర్పడిన ముప్పు'పై చర్చాగోష్టిలో ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ : సనాతన ధర్మంపై వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి స్టాలిన్‌పై బిజెపి కాషాయి మూకల పాశవిక దాడిని పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. మతోన్మాదుల చర్యలకు వ్యతిరేకంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం నగరంలోని కస్తూరిబాయి పేట బెల్లం శోభనాద్రి గ్రంధాలయంలో 'భావప్రకటన స్వేచ్ఛకు ఏర్పడిన ముప్పు' అంశంపై లౌకిక, అభ్యుదయ, ప్రజాతంత్ర వాదులతో చర్చాగోష్టి జరిగింది. ఈచర్చాగోష్టిలో కుల వివక్ష, లింగ వివక్షకు వ్యతిరేకంగా ఈనెల 14న లెనిన్ సెంటర్లో వైట్ బ్యానర్‌పై సంతకాల సేకరణ చేపట్టాలని నిర్ణయించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి. నటరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సాటి మనుషలను సమానత్వంతో చూడలేని, మార్పులేని మనోత్మాదుల వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. యువజన, విద్యార్థి, మహిళ, కార్మిక, ఉద్యోగ సంఘాలతోపాటు పలువురు మేధావులు మాట్లాడుతూ సనాతన ధర్మం ముసుగులో కుల మతాల ప్రాతిపదికన ప్రజలను విభజించి వివక్ష చూపే ఆచారాలు ఏ మతంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయాలను తమిళనాడులో అభ్యుదయ రచయితల సంఘం సనాతన ధర్మంలోని అనాచారాలకు, అకత్యాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తోందన్నారు. సనాతన ధర్మ నిర్మూలన మహా సదస్సులో

చర్చాగోష్టిలో మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు

ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు కొత్తవికావని, ఏడు దశాబ్దాల క్రితమే ఈ సనాతన మనుధర్మానికి చరమ గీతం పలకాలనే నినాదం ముందుకు వచ్చిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మతోన్మాదులు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అంటరానితనం, అసమానతలు, లింగ వివక్షలతో కూడిన సనాతన మనుధర్మాన్ని వదిలివేసి ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఫెడరల్, సామాజిక న్యాయ సూత్రాలు కలిగిన రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. వీటికి విధేయులుగా పాలన చేస్తామని ప్రమాణం చేసి కేంద్రంలోని బిజెపి మంత్రులు ఇప్పుడు ఉదయినిధి స్టాలిన్ కొత్తగా వ్యాఖ్యానం చేసినట్లు పనిగట్టుకుని (మిగతా 6లో)

అంతటా ఉద్రిక్తత

కంచికచర్లలో ...

మైలవరంలో...

గంపలగూడెంలో...

వీరులపాడు : తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ జయంతిలో, జగన్నాథపురం, అన్నవరంగూడెం, మాధవపాన్నారం గోకరాజుపల్లి, తదితర గ్రామాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్న తెదేపా నాయకులను పోలీసులు చిదిరాల భారత రెడ్డి గువ్వల సత్యన్నారాయణ వీరులపాడు పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. **రెడ్డిగూడెం :** టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మెయిన్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కి తరలించారు. టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు దీక్షకు దిగారు. **గంపలగూడెం :** తోట మూల నుండి గాంధీ సెంటర్ వరకు వివిధ గ్రామాల పార్టీ నాయకులు సమిష్టిగా నిరసన తెలిపారు. ఆయా వ్యాపార దుకాణాలను మూయించారు. మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి, తదితరులు అరెస్టు చేశారు. **మైలవరం :** మైలవరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రహదారిపై తెదేపా శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆగిపోవడంతో ఎస్ఐ హరి ప్రసాద్ సంఘటన స్థలం చేరుకున్నారు. తెదేపా నాయకులను బలవంతంగా స్టేషన్ తరలించే ప్రయత్నంలో తెదేపా నాయకులకు పోలీసులకు తోపు లాటజరిగింది. పోలీస్ వాహనంలో పలువురు తెదేపా నాయకులు పోలీస్ స్టేషన్ తరలించారు. **నందిగామ :** మునగచర్ల, అంబారుపేట క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో లు చేశారు. రాస్తారోకో, ధర్నాలతో భారీగా వాహనాలు నిలిపివేయడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. 65వ నెంబర్ జాతీయ రహదారి పై కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ నిలిచి పోయింది. రహదారిపై ధర్నా చేస్తున్న టిడిపి నాయకులకు టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు సంఘీభావం తెలియజేశారు. ధర్నాలో పాల్గొన్న టిడిపి నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ఖండిస్తూ బ్లాక్ డే ప్రకటించారు. ముందస్తుగా మాజీ ఎమ్మెల్యే సౌమ్య, టిడిపి నాయకులను గృహనిర్బంధం చేశారు. అనంతరం సౌమ్యను అరెస్టు చేసి వీరులపాడు స్టేషన్ కు తరలించారు. సౌమ్య ఇంటి వద్దకు భారీగా చేరుకున్న టిడిపి నాయకులు అనంతరం మునగచర్ల, అంబారుపేట క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై ధర్నా చేస్తున్న టిడిపి నాయకులకు టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు సంఘీభావం తెలియజేశారు. రామిరెడ్డిపల్లిలో రహదారిపై నందిగామ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధ కల్పించాలని 8వ తేదీ నుంచి 22 వరకు నిరాహార దీక్షలను మందకృష్ణ మాదిగ ఆదేశాల ఆదేశాల మేరకు శనివారం నందిగామ గాంధీ సెంటర్ ప్రధాన కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో నిరాహార దీక్షను ప్రారంభించారు. **ఇబ్రహీంపట్నం :** మండలంలోని ప్రధాన ప్రాంతాల వద్ద గస్తీ పెట్టారు. ఆందోళనకారులను స్టేషన్‌కు తరలించారు. కొండపల్లి నాలుగు వంతెనల సెంటర్ లో సిఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడ నుండి ర్యాలీగా నినాదాలు చేస్తూ బి కాలనీ దగ్గరకు రాగానే ఇబ్రహీంపట్నం సీఐ శ్రీను తన బృందంతో అక్కడికి చేరుకుని వారిని అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌కు తరలించిన అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో సిఎం జగన్ చిత్ర పటాన్ని టిడిపి నాయకులు దహనం చేసే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పోలీసులకు, టిడిపి నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి దర్శనపు స్వతంత్ర కుమార్ ప్రకటనలో ఖండించారు. మండల టిడిపి నాయకులు, కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలియజేశారు. **తిరువూరు :** టిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జ్ శావాల దేవదత్తును పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలిపేందుకు బైపాస్ రోడ్డులో ఉన్న దత్తును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో దత్తుకు, పోలీసులకు మధ్య వా గ్వివాదం జరిగింది. ఈ క్రమంలో దత్తు కిందపడ్డారు. పోలీసులు అతన్ని స్టేషన్‌కు తరలించారు **జగ్గయ్యపేట :** పట్టణంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రఘురాం, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జగ్గయ్యపేట సిఐ జానకిరామ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిఐ కార్యాలయానికి రఘురాం, రాజగోపాల్‌ను తరలించారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై రాస్తారోకో, టైర్లు కాల్చి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చిల్లకల్లు పోలీసులు సంఘటపా స్థలం వద్దకు విచ్చేసి నిరసనకారులను చెదరగొట్టి కాలిన టైర్లను తీసివేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించారు. గ్రామాల్లో నిరసన, సిఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చంద్రబాబు అరెస్టును జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఖండించారు. **వీరులపాడు :** మండలం పోలీస్ స్టేషన్ వద్ద నాయకురాలు తంగిరాల సౌమ్యను చూపించాలంటూ టిడిపి నాయకులు ఆందోళన చేశారు. **విజయవాడ అర్బన్ :** పటమట అశోక్‌నగర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనూరాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌నగర్ పార్టీ కార్యాలయం వద్ద నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ వద్దకు శాంతియుతంగా ర్యాలీగా నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, కార్పొరేటర్లు పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి కాంత్రిశ్రీ, చెన్నుపాటి గాంధీ, పాల్గొన్నారు. 3వ డివిజన్‌లోని పలు కాలనీలలో మహిళలు పెద్ద ఎత్తున నల్ల జెండాలు పట్టుకుని, నినాదాలు చేశారు. స్తూ చంద్రబాబుకు సంఘీబావం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పేరేపి ఈశ్వర్, పలువురు నేతలు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుపై తెలుగుదేశం శ్రేణులు భగ్గుమన్నాయి. శనివారం తెల్లవారుజామున నంద్యాలలో చంద్రబాబును సిఐడి అరెస్టు చేసిన విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు విజయవాడ నగర వ్యాప్తంగా వివిధ రూపాల్లో తమ నిరసనను తెలియచేశారు. ముందుజాగ్రత్త చర్యగా కొంతమంది తెలుగుదేశం నాయకులను పోలీసులు అరెస్టు చేయగా, మరి కొందరు నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి దేవినేని ఉమా, 52వ డివిజన్ తెలుగుదేశం కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి)లను అరెస్టుచేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అలాగే విద్యాధరపురంలో టిడిపి నాయకులు వర్ల రామయ్యను హౌస్ అరెస్టు చేసినట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఇంటివద్ద తెలుగుదేశం నాయకులు పెద్దయెత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులను భవానీపురం, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పశ్చిమ టిడిపి నాయకులు ఎంఎస్.బేగ్, సారిపల్లి రాధాకృష్ణ, ఆర్.మాధవ తదితరులు వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. కొన్నిచోట్ల తెలుగుదేశం నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రదర్శనలు చేశారు. బుద్దా వెంకన్న కార్యాలయం వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడు కొండలు, కాంద్రేగుల రవీంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు శనివారం నిరసన తెలియచేశారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 52వ డివిజన్ టిడిపి కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) తలకిందులుగా శీర్షాసనం వేసి నిరసన తెలియజేశారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు శనివారం43వ డివిజన్ టిడిపి అధ్యక్షులు దూది బ్రహ్మయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ తీవ్రంగా ఖండించారు. **వత్సవాయి :** తెలుగుదేశం నాయకుల ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. **జి కొండూరు :** అర్ధరాత్రి వేలాదిమంది పోలీసుల ఆధ్వర్యంలో చంద్రబాబును అరెస్టు చేయడం అత్యంత దారుణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జువ్వ రాంబాబు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుడిపూడి శివశంకర్, టీఎన్టియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బూర్సు శివ, ఎస్సీ సెల్ పచ్చిగొల్ల బాలకష్ణ, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని దీన్ని ఖండించారు.

నందిగామలో సౌమ్య...

ఇబ్రహీంపట్నంలో


జగ్గయ్యపేటలో...

తోపులాటలో కిందపడిన దత్తు (తిరువూరు)

విజయవాడలో ఈస్ట్‌లో ...

పెనుగంచిప్రోలు : 65వ జాతీయ రహదారి కొణకంచి అడ్డరోడ్డు వద్ద టిడిపి నాయకులు కాసేపు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని దేశం పార్టీ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఉదయం నుంచి రాత్రి వరకు నాయకులు స్టేషన్‌లోనే వుంచారు. కొంతమందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పెనుగంచిప్రోలులో...

రెడ్డిగూడెంలో...

అవినీతికి కేరాఫ్ చంద్రబాబు పాలన

ఎంఎల్ఎ మల్లాది విష్ణు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : గత చంద్రబాబు పాలన అవినీతికి కేరాఫ్ అని, స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట రూ.371కోట్లు ప్రభుత్వ ధనంను షెల్ కంపెనీల పేరిట దోచుకున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు నివాసంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేంలో ఆయన మాట్లాడారు. బాబు జమానా.. అవినీతి ఖజానా అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇంతగా దిగజారిపోయి ఇన్ని కోట్ల రూపాయలను షెల్ కంపెనీల పేరిట దోచుకోలేదని అన్నారు. బాబొస్తే జాబొస్తుందంటూ నినాదం పేరిట అవినీతి, అమరావతి రాజధాని పేరిట స్కాం చేయటం చంద్రబాబు కే చెల్లిందన్నారు. అమరావతిలో కాంట్రాక్టులు, మౌలిక సదుపాయాల కాంట్రాక్టుదారుల నుంచి సైతం ముడుపులు అందుకున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు దోపిడీకు జనసేన నాయకులు పవన్ కళ్యాణ్, సీపీఐ కేంద్రనాయకులు నారాయణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి రాజకీయ కక్ష అంటూ ముసుగు వేసి అండగా ఉంటున్నారని ధ్వజమెత్తారు. నీతి నిజాయితీ లేనిచంద్రబాబుకు ఏ విధంగా మద్దతు ఇస్తున్నారని జనసేన, సీపీఐ, బీజేపీ లను ప్రశ్నించారు.

నేడు ఎన్‌టిఆర్ ఆత్మ శాంతించిన రోజు

మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట : ఇప్పటివరకు పలు కేసుల్లో స్టేలు తెచ్చుకొని పబ్బం గడుపుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఇక స్టేలు తెచ్చుకునే సీజన్ పోయిందని, ఆయన పాపం పండిందిక ఆయనను కాపాడేవారు ఎవరూ లేరని నిజంగా నేడు ఎన్టీ రామారావు ఆత్మ శాంతించిన రోజు అని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో 550 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన ప్రధాన నిందితుడైన చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమమేమి కాదని, అత్యంత ఆవశ్యకం అని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ విభాగానికి సంబంధించి 550 కోట్ల రూపాయలు స్కామ్‌లో ప్రభుత్వానికి 371 కోట్ల రూపాయలు నష్టం కలిగించిన A1 ముద్దాయి చంద్రబాబు నిజ స్వరూపం బట్టబయలైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మొండితోక జగన్‌మోహన్‌రావు

చంద్రబాబు అరెస్టు పారదర్శకం: ఎంఎల్ఎ

ప్రజాశక్తి - నందిగామ : చంద్రబాబు అవినీతి చేశారు కాబట్టే అరెస్టు అయ్యారని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుపై ఎంఎల్ఎ శనివారం మీడియాతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ నిధులను షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి దోచుకున్న కేసులో సిఐడి దర్యాప్తు పారదర్శకంగా జరుగుతుందన్నారు. పూర్తి ఆధారాలతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని తెలిపారు.

చంద్రబాబు అరెస్టుపై టిడిపి నిరసనలు

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అరెస్టుకు నిరసనగా కృష్ణాజిల్లా వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆందోళనలు నిర్వహించారు. పలుచోట్ల ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం చేసి రోడ్లపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. పోలీసులు వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అలాగే చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చాలా డిపోట్లో బస్సు సర్వీసులు నిలిపివేశారు.

ప్రజాశక్తి-గుడివాడ :చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గుడివాడ నియోజకవర్గంలో పలుచోట్లు నిరసనలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుతో నియోజవర్గంలో టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని మోటూరు అడ్డరోడ్డు వద్ద టిడిపి కార్యకర్తలు రోడ్డుపై బైటాయించి, ప్రభుత్వం దిష్టిబ్మొమను దగ్ధం చేసి, రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు ఆధ్వర్యంలో నందివాడ మండలంలో నిరసనలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసిన సందర్భంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును శనివారం ఇంటి వద్ద అరెస్టుచేసి నందివాడ పోలీసు స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు నందివాడ చేరుకుని నందివాడ సెంటర్‌లో జగన్‌మోహనరెడ్డి డౌన్ డౌన్ అంటూ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు.

వెనిగండ్ల ఆధ్వర్యంలో నిరహార దీక్ష

చంద్రబాబు ఆక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము తన కార్యాలయం వద్ద శనివారం కార్యకర్తలతో నిరహార దీక్షలు చేశారు. అనంతరం ఏలూరురోడ్డు రహదారిపై రాము యూత్ సభ్యులు రాస్తారోకో చేసి, రోడ్లపై టైర్లు కాలుస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే చంద్రబాబును ఆక్రమంగా అరెస్టు చేయడం దారుణమాని అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ) తీవ్రస్థాయిలో ఖండించారు. శనివారం తన కార్యలయంలో విలేకర్లుతో మాట్లాడుతూ ఎంటువంటి నోటిసులు ఇవ్వకుండా తెల్లవారజామున అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబు అరెస్టుకు రాష్ట్రం మొత్తం ఖండిస్తుందని, ఇలాంటి చర్యలు తీసుకున్న ప్రభుత్వనికి ప్రజలు బుద్ధి చేబుతారన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రజాస్వామ్యమని మాజీ ఎంపీపీ మోటూరు వెంకటసుబ్బయ్య అన్నారు . శనివారం పమిడిముక్కల మండలంలోని హనుమంతపురంలో మాజీ ఎంపీపీ మోటూరు వెంకటసుబ్బయ్యను మాజీ వైస్ ఎంపీపీ నేను రామారావును హౌస్ అరెస్ట్ చేశారు. తెలుగుదేశం శ్రేణులు వీరంకులకు సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనేని నరేంద్ర, నాదెండ్ల సుబ్రమణ్యం, లక్ష్మీనారాయణ ,తోడేటి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ** : మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఎన్.విజయకుమార్ ఆదేశాల మేరకు మొవ్వ మండలంలో ఈ నెల 15 వ తేదీ వరకు 144 వ సెక్షన్ అమలు చేస్తున్నట్లు తహశీల్దారు, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సిహెచ్ .వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు. రాజకీయ పక్షాలు ,వివిధ వర్గాల ప్రజలు సహకరించాలని తహశీల్దారు కోరారు.**ప్రజాశక్తి-పెదపారుపూడి** : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి) శనివారం వెంట్రుప్రగడ గ్రామంలో టిడిపి పార్టీ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి ఆదిత్య, గొర్రెపర్తి రవికుమార్, నాగదేసి విజయ ప్రకాష్, ఈశ్వరరావు, చిలక ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబును ఆయన ఇంటి వద్ద శనివారం హౌస్ అరెస్ట్ చేశారు.**ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్** : చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ హనుమాన్ జంక్షన్లోని తన ఇంటిపై నల్లజెండాలను తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి శనివారం ఉదయం ఎగురువేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా పోలీసు వ్యవస్థ పనిచేస్తోందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ఆక్రమంగా అరెస్ట్ చేసారంటూ పోలీస్ స్టేషన్లో నిరాహారదీక్ష చేపట్టిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్య నారాయణప్రసాద్, తెలుగుయువత జిల్లా కార్యదర్శి మండాది రవీంద్ర, మడిచర్ల టీడీపీ నాయకుడు దేవినేని సత్యన్నారాయణలకు టీడీపీ నాయకులు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. **ప్రజాశక్తి-మొవ్వ** : వాణిజ్య కూడలైన కూచిపూడిలో తెదేపా కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర నేతత్వంలో నన్నపనేని యువసేన సభ్యులు, టిడిపి శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన మొవ్వలో పార్టీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : తెలుగు తమ్ముళ్లు ఘంటసాల ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం నిరసన తెలియజేశారు. ఘంటసాల గ్రామంలోని బ్యాంకు సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు అయినపూడి భానుప్రకాష్, పరుచూరి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గొర్రెపాటి సురేష్, కాకుమాని రంగారావు, దోనేపూడి శ్రీనివాసరావు, సోలే శ్రీను, దిరిశం సుధీర్, వెంకటేశ్వరరావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బస్సులు లేక ప్రయాణికుల అగచాట్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు : చంద్రబాబునాయుడు అరెస్టుతో ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమిత మవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ఏవిధమైన సమాచారం లేకుండా శనివారం ఉదయం నుండి బస్సులు తిరగక పోవడంతో వివిధ పనులపై ప్రయాణాలు పెట్టుకున్న ప్రయాణికులు బస్ స్టాప్లు, బస్ స్టాండ్లో బస్సుల కోసం

గుడివాడలో...

హనుమాన్‌జంక్షన్‌లో..

అవనిగడ్డలో...

పడిగాపులు పడ్డారు. ఉదయం నుండి డిపో కే పరిమితమైన బస్సులు సాయంత్రం 4 గంటల తరువాత బయటకు తిరిగాయి. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** :మండల టిడిపి పార్టీ శ్రేణులు ప్రధాన సెంటర్లో శనివారం రాస్తారోకో నిర్వహించారు. స్థానిక ఎస్సై వి. ఎసేబు నిరసనకారులకు వద్దకు చేరుకుని అనుమతులు లేని నిరసనను చేయాలని ఆయన కోరగా దానికి వారి నిరాకరించారు. దీనితో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ చేసిన వారిలో కొడాలి రామరాజు, బెల్లంకొండ ఏడుకొండలు, పామర్తి కన్య భాస్కరరావు, అడుసుమిల్లి రామ్మోహన్, అట్లూరి స్వరూప్, సత్తిబాబు, మోహన్, రాము పలువురు ఉన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : శనివారం ఉదయం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్ నేతత్వంలో టిడిపి నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీనితో పోలీసులకు టిడిపి నాయకులకు మధ్య వాగ్యు వాదం చోటుచేసుకుంది. ఒక దశలో ఒకరినొకరు దోచుకోవడం కూడా జరిగింది అనంతరం నల్ల జెండాలు నల్ల బ్యాడ్జీలు ధరించి రాజీవ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించారు. టిడిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు మాచవరపు ఆదినారాయణ ఘంటసాల కన్నయ్య మండ లి రామ్మోహన్రావు మెగావత్ గోపి లుక్కా పిచ్చయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : చంద్రబాబు నాయుడు అరెస్టును నియోజకవర్గ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్** : పెడన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కాగిత కష్ణప్రసాద్ తో పాటు సుమారు 100 మంది టీడీపీ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేసిన తమను విడుదల చేయాలని నిరసనకు దిగజారారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న సమయంలో గుండె పోటుకు గురైన కత్తివెన్నుకు చెందిన మాజీ జెడ్పీటీసీ ఒడుగు తులసీరావునును హాస్పిటల్ కు తరలించారు.

చంద్రబాబు అరెస్టు న్యాయమైన చర్య : ఎంఎల్ఎ

ప్రజావక్తి-అవనిగడ్డ : స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో 371 కోట్ల రూపాయల స్కాంకు పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దోషిగా చేరడంతో ఆయనను సిఐడి పోలీసులు అరెస్టు చేయడం న్యాయబద్ధమైన చర్యగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ బాబు మాట్లాడారు. 2014 అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే చంద్రబాబు నాయుడు ఈ స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. విద్యార్థులు ఉద్యోగులకు స్కిల్ ట్రైనింగ్ పేరుతో సి మెన్స్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని 90 శాతం వారు నిధులు ఇచ్చే విధంగాను 10 శాతం ప్రభుత్వ వాటా కింద పెట్టుబడి పెట్టే విధంగా ఒప్పందం కుదుర్చుకొని క్యాబినెట్లో నోటు పెట్టి దానిని ఆమోదింప చేసుకున్నారన్నారు. అయితే ఆ కంపెనీ లోని ఉద్యోగి సామాన్ బోస్ అనే వ్యక్తి కంపెనీ యాజమాన్యానికి సంబంధం లేకుండానే సంప్రదింపులు చేశారని వారు కోర్టుకు చెప్పడం కూడా జరిగిందన్నారు. అదేవిధంగా కంపెనీ ద్వారా వచ్చిన 371 కోట్లు విషయాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ రికార్డులు కూడా రాశారన్నారు. అన్ని

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ఆధారాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏజెన్సీలన్నీ ఎంక్వయిరీ చేసి కుంభకోణం జరిగిన విషయాన్ని వాస్తవాలను బయటపెట్టాయన్నారు. ఈ ఆధారాలతోనే చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం జరిగిందన్నారు. అయితే చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడాన్ని రాద్ధాంతం చేస్తున్నారని, నేరం చేసిన వారు ఎవరైనా ఎంతటి వారైనా చట్టం ముందు అందరూ సమానులే అన్నారు. గతంలో బీహార్ దాణ కుంభకోణంలో లాలూ ప్రసాద్ యాదవ్ ను అదేవిధంగా గతంలో ఝార్ఖండ్ ముఖ్యమంత్రిని అరెస్టు చేసిన ఉదంతాలను గుర్తు చేశారు. కక్ష సాధింపుతోనే అరెస్టు చేశారంటూ గోల చేస్తున్న ప్రతిపక్షాల వారు వాస్తవాలను గుర్తించాలని, రాష్ట్రంలో అవినీతి లేని నీతివంతమైన పాలన అందించేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే అవినీతికి పాల్పడ్డ వ్యక్తులు ఎవరైనా వారు చేసిన నేరానికి శిక్ష తప్పదని నేరం చేయకుంటే ఏ ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయాల్సిన అవసరం ఉండదు అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కష్ణా గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ సొమ్మును దోచేసిన పెద్దలు ఆ సొమ్ములను సొంతం చేసుకునే వారిని కానీ నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దోపిడీ చేసిన వ్యక్తుల నుండి ప్రభుత్వానికి రావలసిన సొమ్ములను వారి నుండి వసూలు చేసి పేదలకు పంచితే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్, భాష గ్రామ మాజీ సర్పంచ్ నలుకుర్తి పథ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సిఐ

- క్షతగాత్రుడికి ప్రథమచికిత్స చేసి ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ కూడలిలో లారీ ఢీకొని గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి హనుమాన్ జంక్షన్ సీఐ నరసింహమూర్తి మానవత్వాన్ని చాటిచెప్పారు.హనుమాన్ జంక్షన్ కూడలిలో శనివారం లారీ ముందు వెలుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో వాహనదారుడు లారీ కింద పడిపోయి కాలికి బలమైన గాయమైంది. టీడీపీ నిరసనకారులను అదుపులోకి తీసుకుని వెళ్లిపోతున్న సీఐ అక్కడే ఉండటం తో ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రుని ప్రథమచికిత్స చేసి తన వాహనంలో కానిస్టేబుల్ సహకారంతో ఆసుపత్రికి పంపించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి సేవలందించడంతో పాటు తన వాహనంలో క్షతగ్రాతున్ని అసుపత్రికి తరలించడంపై స్థానికులు సీఐ నరసింహమూర్తిని కొనియాడారు. క్షతగాత్రుడు పెదవేగి మండలం నడుపల్లి గ్రామానికి చెందిన ఉప్పలపాటి ప్రసాద్లోని, ప్రమాదానికి కారణమైన లారీని, డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలిపారు. అదే కూడలిలో ఉదయం జరిగిన మరో ప్రమాదంలో పేపర్బాయ్గా సేవలందిస్తున్న బి. ప్రేమ్సాగర్ను లారీ ఢీకొనడంతో కాలునుజ్జయి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జనార్ధన్ తెలిపారు.

చంద్రబాబు అభిమాని మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : చంద్రబాబు అరెస్టు అయ్యారన్న సమా చారంతో ఘంటసాల మండలం, తాడేపల్లి గ్రామానికి చెందిన కొడాలి సుధాకర రావు(65) గుండెపోటుతో మరణించిన సంఘటన శనివారం జరిగింది. సుధాకర రావు 1983లో టీడీపీ ఆవిర్భావం నుంచి నేటి వరకు టీడీపీ కార్యకర్తగా కొనసా గుతున్నాడు. మేకలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్న సుధ ఆకస్మిక మరణంతో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు ఏడుస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తుంది. విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ వీరభద్రరావు, టీడీపీ నేతలు పరుచూరి సుభాష్ చంద్రబోస్ సంతాపం తెలియజేశారు.

365 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం 365 కేసులు జూనియర్ సివిల్ జడ్జి కె. శ్రీహరి పరిష్కరించినట్టు బార్ అసో సియేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్ తెలిపారు. వీటిలో సీసీ ఐపీసీ కేసులు 39, ఎన్ ఐ ఏసీటీ ఒకటి, ఓఎస్ (ఎమ్) 5, ఓఎస్(టీ) ఒకటి, పీఎల్సీ 3, పెటీ కేసులు 286 పరిష్కరించి వీటికి సంబంధించి రూ. 1,76,540 జరిమానా విధించిన నట్టు తెలిపారు.

అన్నప్రసాద వితరణ

ప్రజాశక్తి-హను మాన్ జంక్షన్ : వేలేరు, శ్రీవేంక టేశ్వర అవిర్నేని తారక బ్రహ్మం, దోనవల్లి పుష్పా వతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వం స్వామి దేవస్థాన ఆవరణలో శనివారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ట్రస్ట్ కార్యదర్శి నందింగం స్వామి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి ప్రతి శనివారం 300 మందికి పైగా భక్తులకు, పేదలకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో యలమంచలి శ్రీరామ చంద్రమూర్తి, సుబ్బారావు, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు బోయి సత్యబాబు

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి -వన్‌టౌన్ : మున్సిపల్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని సిఐటియు ఉపాధ్యక్షులు బోయి సత్యబాబు సంబంధిత అధికారులను కోరారు. శనివారం జక్కంపూడి కాలనీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ప్రతి నెలా 5వ తేది నాటికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంఖ్య పెంచాలని, కాంట్రాక్ట్ వర్కర్స్‌ని పర్మినెంట్ చేయాలన్నారు. సియల్ అమలు చేయాలని, పని భారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య (సిఐటియు) యూనియన్ నాయకులు ఎం దుర్గా, బుజ్జి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆయా రంగాలపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులకు సంబంధించిన రంగాలపై పట్టు సాధించాలని తద్వారా అద్భుతమైన విజయాలను పొందుతారని చంద్రయాన్‌కు విడిభాగాలను అందించిన నాగసాయి ప్రెసిషియన్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బి.నాగభూషణరెడ్డి అన్నారు. ఇస్రో పంపే ఉపగ్రహాలకు బ్యాటరీ విభాగానికి అవసరమైన విడిభాగాలను అందిస్తున్న హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల పూర్వ విద్యార్థి నాగభూషణరెడ్డితో పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ తమ విద్యార్థులతో రెండు రోజులుగా వివిధ విభాగాలతో ముఖాముఖి కార్యక్రమాన్ని శనివారం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణరెడ్డి మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక పరిజ్ఞానం అపూర్వమన్నారు. ప్రపంచ దేశాల్లో గర్వించదగ్గ స్థాయిలో ఇస్రో అద్భుతమైన పనితీరును కనబరుస్తుందన్నారు. ఇస్రో నుండి అంతరిక్షంలోకి పంపించే చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 వంటి ఉపగ్రహాలలో ఉపయోగించే లిథియం అయాన్ బ్యాటరీలకు రక్షణ కవచంలా ఉండే నాణ్యమైన పరికరాలను తయారుచేసి అందించే బాధ్యతను తమ సంస్థ నిర్వహిస్తుందన్నారు. ఒక్కొక్క ఉపగ్రహం డిజైన్ ఒకో విధంగా ఉంటుందన్నారు, అందులో బ్యాటరీ చాలా కీలకమైనదన్నారు. వేడి ప్రభావానికి తక్కువగా గురవ్వటంతో పాటుగా అధిక సమయం పని చేసే బ్యాటరీ వ్యవస్థకు కవచంలా అవసరమయ్యే భాగాలను తాము అందిస్తామని వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. విద్యార్థులు అత్యుత్తమ లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నో అవకాశాలు వస్తాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు నాగభూషణరెడ్డి వంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తద్వారా ఇంజనీరింగ్ విద్యలో గొప్ప ఆవిష్కరణలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్ మణికంఠ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎపిపిఎస్ఎ) జగ్గయ్యపేట డివిజన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ సమీపంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంపిక కాబడిన 48 మంది ఉపాధ్యాయులకు, జగ్గయ్యపేట డివిజన్ (జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలు)లోని ప్రతి పాఠశాల యాజమాన్యానికి, వారి పాఠశాలల్లో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు గౌరవ సన్మాన కార్యక్రమం కెడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, ఎపిపిఎస్ఎ జిల్లా అధ్యక్షులు గొల్లపూడి మోహనరావు, జగ్గయ్యపేట డివిజన్ అధ్యక్షులు కొమరగిరి భరద్వాజ్, సెక్రటరీ షేక్ కాలేషా, ట్రెజరర్ ప్రతాపరెడ్డి చేతులు మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం తన్నీరు నాగేశ్వరరావు, సుధారాణి దంపతులకు, విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయులుగా కాకాని నగర్ క్యాంపస్ నుండి శ్రీనివాసరెడ్డి, సరితకు, విజ్ఞాన్ నగర్ క్యాంపస్ నుండి కిరణ్, ప్రకాష్‌ను సన్మానించారు.

రైల్వే కార్మికులకు పనులు కల్పించండి : వివిఎల్ నరసింహులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్‌లో రక్షక్, పద్మావతి కాంట్రాక్ట్ సంస్థలు పనుల్లో నుండి ఆపివేయబడిన కాంట్రాక్ట్ కార్మికులందరినీ పనిలోకి తీసుకునే విధంగా రైల్వే సత్వరమే చర్యలు తీసుకోవాలని రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు కోరారు. శనివారం కార్మికులు మస్టర్ పాయింట్ వద్ద కార్మికులు చేపట్టిన నిరసన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పనిలో కార్మికులు ఎంత మంది అవసరమో నియమించుకుని అవకాశం రైల్వే అధికారులదే గానీ, కాంట్రాక్టర్ లేదని చెప్పే స్పష్టమైన ఆదేశాలు వున్న జీవో వున్నా కార్మికులను పనిలో పెట్టడంలో నిర్లక్ష్యం ఎందుకో? ఎవరి లాభం కోసం ఈ నిర్లక్ష్యం? అనే సందేహాలు తలెత్తుతున్నాయని అన్నారు. కార్మిక శాఖ వద్ద అయినా రైల్వే అధికారులు నిజాయితీగా వ్యవహరించాలని, కార్మికులకు ఉపాధి కల్పించేలా కాంట్రాక్టర్‌పై చట్టపరమైన ఒత్తిడి చేయాలన్నారు. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రెండు నెలలుగా పనిలేకుండా చేసి కార్మికులను పస్తులు పెట్టడంలో కాంట్రాక్టర్, రైల్వే అధికారులు ఏకమవ్వటం అన్యాయమన్నారు. ఆర్థిక కష్టాలు ఎన్ని ఎదురైనా కార్మికులు పట్టుదలగా చేస్తున్న పోరాటానికి సిఐటియు అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. ఈ పోరాటంలో అంతిమ విజయం కార్మికులదే అన్నారు. ఆర్థిక కష్టాల్లో వున్న కార్మిక కుటుంబాలకు ఈ రోజు కూరగాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సహాయం చేసిన రాజీవ్ మార్కెట్ ముఠా కార్మికుల యూనియన్ (సిఐటియు) వారికి అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరింత సహాయం కార్మికులకు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈవి నారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్టు కార్మికులకు కూరగాయలు పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

డాక్టర్ రెజీనా మృతికి పలువురు సంతాపం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరానికి చెందిన మేరిస్ స్టెల్లా కళాశాల పూర్వ తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ గుండ్లపల్లి రెజీనా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. ఆమె అంత్యక్రియలు తిరుపతి వద్ద గల చంద్రగిరిలో శనివారం నిర్వహించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. పలు తెలుగు సాహిత్య అవార్డులను పొందిన డాక్టర్ రెజీనా స్టెల్లా కళాశాల తెలుగు రీడర్‌గా ఎంతో మందికి పరిచయస్తులు. రెజీనా మృతి పట్ల పలువురు నగర ప్రముఖులు, పలు కళాశాలల అధ్యాపకులు సంతాపం తెలిపారు. డాక్టర్ రెజీనా 1948 మే 3న గుంటూరు జిల్లాలో జన్మించారు. ఆమె విద్యాభ్యాసం అంతా గుంటూరులోని సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఎంఫిల్, పిహెచ్‌డి ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి పూర్తిచేశారు. 1972లో నగరంలోని మేరిస్ స్టెల్లా కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. 34 సంవత్సరాలు అదే కళాశాలలో పనిచేసి రిటైర్ అయ్యే నాటికి తెలుగు రీడర్‌గా ఎదిగారు. ఆమె ఎన్నో తెలుగు సదస్సులలో ప్రసంగాలు చేశారు. ఆమె భర్త దేవానందం అగ్రికల్చరల్ శాఖలోఅసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. డాక్టర్ రెజీనాకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. తల్లి మరణించారనే వార్త తెలియగానే వారు ఇక్కడకు చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు. డాక్టర్ రెజీనా భౌతిక కాయాన్ని శుక్రవారం నగరంలోని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు.

రెజీనా (ఫైల్)

ప్రేక్షకాదరణ పొందుతున్న జీ తెలుగు కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జీ తెలుగు ఛానల్‌లో ప్రేక్షకాదరణ పొందుతున్న కార్యక్రమాలు ఎన్నో వస్తున్నాయని, ముఖ్యంగా ప్రతి కార్యక్రమం ఆకట్టుకునే విధంగా రూపొందిస్తున్నామని ఛానల్ ప్రతినిధి కె.ఎస్.ప్రభు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలే జీ తెలుగు ప్రారంభించిన నిండు నూరేళ్ల సావాసం, జగద్ధాత్రి కార్యక్రమాలు అంచనాలను మించి ప్రేక్షకులకు చేరువయ్యాయని తెలిపారు. నిండు నూరేళ్ల సావాసం నటీ నటులు ఇటీవలే ప్రేక్షకులతో కలసి శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం కూడా నిర్వహించారని తెలిపారు. జగద్ధాత్రికి ఆదరణ చూస్తే పెద్ద పెద్ద కటౌట్లు కూడా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేశారని తెలిపారు. రానున్న కాలంలో ఇంకా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

డాటా సెంటర్‌కు ఎయిర్‌టెల్ సహకారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ప్రముఖ టెలికమ్యూనికేషన్ సంస్థ భారతీ ఎయిర్‌టెల్ డాటా సెంటర్ కంపెనీకి పునరుత్పాదక విద్యుత్ సహకారం అందించనున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. విజయవాడలో ఎడ్జ్ డాటా సెంటర్‌కు విద్యుత్ సరఫరా చేయడానికి ప్రాజెక్ట్ కంపెనీ వైబ్రంట్ ఎనర్జీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఎయిర్ టెల్ సంస్థ పలు సంస్థలతో ఒప్పందాలను కూడా చేసుకున్నట్లు తెలిపారు. కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను తగ్గించాలనే తమ లక్ష్యంగా భాగందగా కాంటినమ్ గ్రీన్ ప్రయివేట్ లిమిటెడ్, వైబ్రాంట్ ఎనర్జీ సంస్థలతో వాటాలను ఎయిర్‌టెల్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. రానున్న కాలంలో కూడా పలు సంస్థలతో తమ సంస్థ పనిచేయనుందని తెలిపారు.

డాక్టరేట్ పొందిన ఎన్.వి.రావుకు అభినందనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యా సంస్థ ద్వారా ఎంతో మందిని తీర్చిదిద్దుతూ, ఈ వయస్సులో కూడా ఆయన నాగార్జున విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో డాక్టరేట్ అందు కున్న ఎన్.వి.రావుకు ఎ.పి. అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. శనివారం స్థానిక చిట్టినగర్‌లోని ఎస్వీ ఫంక్షన్ హాల్ నందు ప్రముఖ న్యాయవాది వేముల హజరతయ్య గుప్తా అధ్యక్షతన రాకేష్ విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్.వి.రావుకి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ తీసుకున్న నేపధ్యంలో అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ బాబు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఎన్.వి. రావు దంపతులను సత్కరించారు.

ఎన్‌వి రావు దంపతులను అభినందిస్తున్న దృశ్యం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - విజయవాడ : పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణలో భాగంగా నగరంలోని పాత బావులు, మురుగు కాలువల నిర్వహణ సక్రమంగా జరగాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ జరిగింది. నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్య నాయక్ శనివారం ఉదయం వన్‌టౌన్, సత్యనారాయణ పురం ఏరియాలో పర్యటించి పాత బావులను గుర్తించి వాటిలో దోమల లార్వా వృద్ధి చెందకుండా మందులు కొట్టి, బావులను పైన గుడ్డలతో కట్టడం, మురుగు కాలువల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ మాట్లాడుతూ నగరంలో దోమల నివారణకు ప్రతిరోజు హ్యాండ్, లితో ఫాగింగ్ యంత్రాల ద్వారా ఫాగింగ్ నిర్వహిస్తూ, నీరు నిల్వ యున్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, పి.డి.పి. వర్క్, లార్వా గుర్తించిన ప్రదేశాలలో, కల్వర్ట్‌ల క్రింద పవర్ స్ప్రేతో స్ప్రే చేయించటం తదితర యాంటిలార్వల్ ఆపరేషన్స్ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు

మైలవరం చేరుకున్న సైకిల్ యాత్ర

ప్రజాశక్తి మైలవరం : విద్యారంగ అభివృద్ధికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శనివారం మైలవరం చేరుకుంది. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు అజయ్ కుమార్, చరణ్, కార్తీక్, వేదలు స్థానిక ఎన్టీఆర్ సీ ఈకళాశాల వద్ద స్వాగతం పలికారు. అనంతరం మైలవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ నారాయణ నగర్ లోని గురుకుల పాఠశాల, బాలికల హాస్టల్, బాలుర వసతి గృహ వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు జి గోపి నాయక్ లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల విద్యారంగం కుంటుపడుతుందన్నారు. నూతన విద్యా విధానం వెలుగులో యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ ఆదేశాలను అనుసరించి ఆ అమలు చేయాలన్నారు. ముందస్తు ప్రణాళిక అవగాహన లేకుండా ప్రయోగాలు చేయడం ద్వారా ప్రతికూల ఫలితాలు వచ్చే ప్రమాదముంద ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎస్ కె జాబితా నాయకులు మన్మధ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి - వత్సవాయి : పోలంపల్లి గ్రామ కాపురస్తుడు దారెల్లి నాగేశ్వరరావు తన తండ్రి దారెల్లి వెంకటేశ్వర్లు అదృశ్యంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గొర్రెల కాపరిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు 40 రోజులుగా కనిపించడం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

మెగా లోక్ అదాలత్‌లో 783 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట కోర్టుల పరిధిలో శనివారం జరిగిన మెగా లోక్ అదాలత్‌లో 783 కేసులు పరిష్కారం అయినట్లు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి తెలిపారు. వీటిలో ఏజీఎం కోర్టులో 710 పిడిఎం కోర్టులో 73 కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నిపాక కాంతారావు, కార్యదర్శి మెట్టెల ఆంజనేయులు, ఏజిపి టివిఎల్ నరసింహారావు, న్యాయవాదులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, జె శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఊర చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక చెరువు బజార్‌లో 3 కోట్ల రూపాయలతో జరుగుతున్న చెరువు అభివృద్ధి పనులను శనివారం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే చెరువు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ తదితర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో ఈ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

రాజీమార్గమే రాజమార్గం

• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణయ్య

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాజీమార్గమే రాజ మార్గం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్యా ఉద్దేశం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.ఆర్ కష్ణయ్య అన్నారు.కష్ణా జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టులలో శనివారం జాతీయలోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.వి.ఆర్ కష్ణయ్య మాట్లాడుతూ కష్ణాజిల్లాలో వివిధ కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ, 42 బెంచీల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు కష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు తెలిపారు.కష్ణాజిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో 42 బెంచ్ లను ఏర్పాటు చేశామన్నారు కక్షిదారులు తమ పెండింగ్ కేసులు పరిష్కరించు కోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.మోటారు వాహన ప్రమాద భీమా కేసు పరిష్కారానికి కక్షిదారు, ఇన్సూరెన్స్ కంపెనీ ముందుకు రావడంతో కేసు ఫైల్ చేసిన 90 రోజుల్లోగా పరిష్కరించి, బాధితునికి రు. 1.30 లక్షల రూపాయల బీమా మొత్తాన్ని చెక్కు రూపంలో ఈరోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాధితునికి అందించడం జరిగిందని తెలిపారు.లోక్ అదాలత్ ల ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కాలం, సమయం, డబ్బు వధా కాదని తెలిపారు.90 రోజుల్లోగా మోటారు వాహన ప్రమాద బీమా కేసు పరిష్కరించి మోటారు వాహన ప్రమాద బీమా కేసుకు సంబంధించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక చేతులు మీదుగా బాధితునికి రు.1.30 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి డాక్టర్ షేక్ మొహమ్మద్ ఫజలుల్ల, మోటారు వాహన ప్రమాద బీమా కేసులో బాధితుడు చిల్లు ముంత వెంకట కష్ణ మోహన్, పిటిషనర్ తరపున న్యాయవాది ఓఎస్ఎ శివకుమార్, న్యూ ఇండియా ఎస్యురెన్స్ కంపెనీ లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ హాజరయ్యారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

చంద్రబాబు పని అయిపోయింది : వైసిపి

ప్రజాశక్తి-గన్నవరం : స్కిల్ డెవలప్‌మెంట్ నిధుల అవినీతి కుంభకోణంతో రాష్ట్రంలో చంద్రబాబు పనైపోయిందని గన్నవరం నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నైపుణ్యాభివద్ధి కార్యక్రమాల కోసం కేటాయించిన నిధుల రూ.371 కోట్లు దుర్వినియోగంతో ఆ సంస్థ ముడిపడి ఉందన్నారు. అక్రమార్జన చేసిన నిధులను విదేశాలకు తరలించి, అక్రమ మార్గాల ద్వారా తిరిగి దేశంలోకి చంద్రబాబు తీసుకొచ్చినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం 371 కోట్ల ప్రజాధనాన్ని తగినంత పరిశీలన లేకుండానే లేదా సరైన ప్రక్రియ లేకుండా విడుదల చేసినట్లు వెల్లడి చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అభ్యంతరాలకు వ్యతిరేకంగా నిధుల విడుదలను సులభతరం చేయడంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉండవచ్చని ఆరోపణలు సూచిస్తున్నాయని చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో పాల్గొన్న కంపెనీలు పన్నులను ఎగవేస్తున్నాయని, హవాలా ఛానెల్‌ల వాడకంతో సహా అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలలో నిమగ్నమై ఉన్నాయని ఆరోపణలు వచ్చాయన్నారు.ఈ ఆరోపణలపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఏసీబీ అధికారులను గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కోరారు. ఎంపీపీ అనగాని రవి, వైయస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి గౌసాని, సీనియర్ నాయకులు కాసర్నేని గోపాలరావు, మేచినేని బాబు, చిమట శ్రీను పాల్గొన్నారు.



విద్యార్థికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : నీట్ పరీక్షలో స్టేట్ ర్యాంక్ సాధించిన పేద విద్యార్థికి శనివారం ప్రముఖ డాక్టర్ ఆర్ వి లక్ష్మణ రావు ఆర్థిక సహాయం అందించారు. బందరు మండలం, రుద్రవరం గ్రామంలో చెందిన బి మహేశ్వర రావు నీట్ పరీక్షలో 1498 స్టేట్ ర్యాంక్ సాధించి, ఆంధ్ర యూనివర్సిటీ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నాడు. పేద కుటుంబం కావటం, చదువుకునే స్తోమత లేకపోవటంతో స్థానిక డాక్టర్ ఆర్ వి లక్ష్మణ స్వామి (చిన్నాపురం డాక్టర్) చదువుకు అయ్యే ఖర్చు అంతా బరిస్తానని హామీ ఇస్తూ వెంటనే కావలసిన ఆర్థిక సహాయం అందించారు.

ప్రజలను రెచ్చగొట్టే విధానాలు బిజెపి మానుకోవాలి

ప్రజాశక్తి - గుడివాడ : బిజెపి ఢిల్లీలో సమరయోధుల స్మారక కేంద్రం నిర్మిస్తామని దేశవ్యాప్తంగా చిటికెడు మట్టిని సేకరించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అన్నారు. గుడివాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులను భావితరాలు స్మరించుకునేందుకు ఏర్పాటు చేస్తున్న స్మృతి వనం చరిత్రలో నిలిచిపోతుందని బిజెపి నాయకులు పచ్చి అబద్దాలు చెబుతున్నారన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి ద్రోహం చేసిన ఆర్ఎస్ఎస్ మూలాలే బిజెపి అన్నారు. బిజెపి అబద్ధాలు చెప్పి ప్రజల్లో వైసమ్యాలు పెంచే పార్టీ ,సనాతన ధర్మం చేస్తున్న బిజెపి సతి సహగమనాన్ని ఆమోదిస్తుందా అని ప్రశ్నించారు. మహిళలు కించపరిచే విధానాన్ని బిజెపి అమలు చేస్తుందా బీజేపీ చెప్పే మాటలకు చేతలకు చాలా విద్వేషాలకు కారణమవుతున్నాయన్నారు. ఈ లౌకిక రాజ్యాంగాన్ని బిజెపి ఆమోదిస్తుందా అని ప్రశ్నించారు. బిజెపి ప్రజలను రెచ్చగొట్టే విధానాలని వెంటనే మాను కోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి రజిని పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

'ఇండియా' కూటమి విజయంపట్ల హర్షం

ప్రజాశక్తి ఉయ్యూరు: ఇటీవల జరిగిన 6 రాష్ట్రాలలో 7 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగగా అత్యధిక స్థానాల్లో గెలుపొందిన 'ఇండియా' కూటమి విజయంపట్ల నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమీల్ అహ్మద్ బేగ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బీజేపీపై ప్రజా వ్యతిరేకతకు నిదర్శనంగా ఆయన అభివర్ణించారు. రాబోయే జమిలీ ఎన్నికల్లో బీజేపికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. 'ఇండియా' కూటమి ఏర్పాటు తర్వాత తొలి విజయంగానూ రాబోయే ఎన్నికల్లో మరిన్ని విజయాలు సాధిస్తుందని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమీల్ అహ్మద్ బేగ్ ధీమా వ్యక్తం చేశారు. ఇది అసాధారణ విజయమని, ఈ విజయంతో 'ఇండియా' కూటమి మరింత పటిష్టమై ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని జమీల్ అహ్మద్ బేగ్ అన్నారు.

మహాపురుషుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛావాయువులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మహా పురుషులు దూరదష్టితో చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితమే బహుజనులు నేడు అనుభవిస్తున్న ఫలితాలని పలువురు వక్తలు కొనియాడారు. సామాజిక పరివర్తన కేంద్రం ఆధ్వర్యములో శనివారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో 'సామాజిక పరివర్తనలో సెప్టెంబర్' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భస్తగా విద్యుత్ శాఖ డిఈ ఉన్నావ్ వినయ్ కుమర్ పునా ఒడంబడిక సందర్భముగా డా అంబేడ్కర్ ఎదుర్కొన్న సవాళ్లపై విపులలీకరించారు. రాజమండ్రీ ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డా. చీలుకోటి కుర్మయ్య పెరియార్ రామస్వామి నాయకర్ తమిళనాడులో చేపట్టిన ద్రావిడ ఉద్యమం గురించి ప్రసంగించారు. ఏబిస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పంతగాని రమేష్ కాన్షిరామ్ రచించిన చెంచాయుగం పుస్తకం గురించి వివరించారు. సామాజిక ఉద్యమ కారులు మత్తే నాగరాజ్ మహాత్మా పూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ సంస్థ ఏర్పాటు, లక్ష్యాల గురించి ప్రసంగించారు. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్ యూనియన్ రాష్ట్ర నాయకులు బట్టు శ్యామ్ ప్రసాద్ కవి కోకిల గుర్రం జాషువా పద్యాలు, పాటలతో సభికులను అలరించారు. యువ నాయకులు చింతపల్లి మనోహర్ సభా పరిచయం అనంతరం మహనీయుల చిత్ర పటాలకు పుల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున బహుజన నేతలు పాల్గొన్నారు.

వెండిపళ్లెం బహూకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారికి వెండి పళ్లెం ని సమర్పించారు. వడ్ల మన్నాడు గ్రామ ప్రము ఖులు పెన్నేరు ప్రభాకర్ రావు దంపతులు 258 గ్రాముల విలువైన వెండి పళ్ళెమును వారి కుమార్తె చేతుల మీదగా అమ్మవారికి శనివారం సమర్పించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

వెండిపళ్లెం బహూకరిస్తున్న దృశ్యం

15 అడుగుల

మట్టి కాణిపాక వినాయక విగ్రహం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక రాజు పేటలో లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో 36 వ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విష్ణుభట్ల సత్య నారాయణ శర్మ (దత్తు) ఆధ్వర్యంలో 15 అడుగుల కాణిపాక వినాయక మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ స్వామివారి ప్రసాదం లడ్డూ వేలం పాటతో కొంత మందికే ప్రసాదం అందుతుందని, ఈ సంవత్సరం భక్తులకందరికీ ప్రసాదం అందే విధంగా టోకెన్లు ఇచ్చి చివరి రోజున స్వామి ప్రసాదాన్ని లడ్డు రూపంలో ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సమ్మెట శ్రీను, సభ్యులు నూలు సత్య నారాయణ (సత్తిబాబు), బీరం బాలకష్ణ, దేవరం లక్ష్మణ, దేవరం శివరామకష్ణ (బాజీ), రాజేష్ పాల్గొన్నారు.

15 అడుగుల మట్టి విగ్రహం

ఘనంగా రామకృష్ణ నాట్యమండలి వార్షికోత్సవం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక మహతి ఆడిటోరియంలో శనివారం రామకృష్ణనాట్య మండలి 48 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ఒక సాంస్కృతిక సంస్థ 48 సంవత్సరాలుగా నిర్విరామంగా కళా సేవలు అందించడం అభినందనీ యమని వ్యాఖ్యానించారు. రంగ స్థలాన్ని నమ్ముకుని దశాబ్దాలుగా సేవలందిస్తున్న కొండేటి జనార్ధన గౌడ్, గోపి శర్మ, దాసరి వరలక్ష్మి, పువ్వుల శోభా రాణిలను నాట్యమండలి ఘనంగా సత్కరించింది. జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షత నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్టీసి డిపో మేనేజర్ టి పెద్ది రాజు మాట్లాడుతూ నాట్యమండలి 48 సంవత్సరాలుగా పౌరాణిక నాటకాలను ప్రదర్శిస్తూ, సంస్కృతి కాపాడుతూ, వద్ధ కళాకారులను ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. నాట్య మండలి నిర్వాహకులు జగన్మోహన్రావు కషి చిరస్థాయిగా నిలుస్తుందని చెప్పారు. న్యాయవాది జొన్నవిత్తుల మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతిని చాటి చెప్పే పౌరాణిక నాటకాలను ఆదరించి ప్రోత్సహించాలన్నారు. ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మన పద్య నాటకాలకున్న గుర్తింపు ప్రపంచంలో మరే నాటకానికి లేదన్నారు. మనసుని రంజింప చేయడమే కాకుండా మన పద్య నాటకాలు మనకి మంచి మార్గాన్ని చూపుతాయని వ్యాఖ్యానించారు. అనంతరం చింతా కష్ణ రాణా ప్రతాప్ సింగ్, ఏడుకొండలు కాశీపతి ఏకపాత్రాభినయములు ప్రదర్శించారు. జె. జగన్ మోహన్ రావు (కష్ణుడు) టి రాజేశ్వరావు (కర్ణుడు) లు ప్రదర్శించిన కర్ణ సందేశం ఘట్టము. బి నాగలక్ష్మి, బి. శ్రీనివాసనాయుడులు ప్రదర్శించిన మహిషాసురమర్దని నాటకం యుద్ధఘట్టము ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. శ్రవణ కుమార్, పెదబాబు, రామకష్ణ, వీరాంజనేయులు నాటకానికి వాద్య సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య, భావ తరంగిణి సంపాదకులు భవిష్య, మచిలీపట్నం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల సూరిబాబు, రంగస్థల సీనియర్ నటి గంధం రాజేశ్వరి, నాట్యమండలి నిర్వాహకులు జె. జగన్ మోహన్ రావు, నాట్యాచార్య వై. పూర్ణచంద్ర రావులు పాల్గొన్నారు..

చింతలా ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కానూరులోని పెనమలూరు పోలీసుస్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన చింతలా ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీను 'వకీల్ సాబ్' చిత్రం నటి అనన్య నాగళ్ల, జబర్దస్త్ ఫేమ్ రీతు చౌదరి శనివారం ప్రారంభించారు. విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని, అలాంటి వారి కోసం ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రారంభించడం శుభపరిణామని అనన్య, రీతు చౌదరి పేర్కొన్నారు. విదేశాల్లో విద్యకు చింతల ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఉత్తమ ఎంపిక అని అన్నారు. అనంతరం కన్సల్టెన్సీ అందిస్తున్న సేవల వివరాలను నిర్వాకులు వారికి వివరించారు. ఈ సందర్భంగా అనన్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థినీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ఎక్కువగా మక్కువ చూపుతున్నారని, అయితే ఏ దేశంలో, ఏ కాలేజీలో ఏ కోర్సు చేయాలో తదితర వివరాలు తెలియక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాంటి వారందరి కోసం చింతల ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కన్సల్టెన్సీ నిర్వాహకులు సాయి కుమార్ మాట్లాడుతూ విదేశాలలో చదువుకోవాలనుకునే విద్యార్థినీ విద్యార్థుల కోసం తమ సంస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఏ కళాశాలలో ఏ కోర్స్ చేయాలో తెలియక విద్యార్థులు సతమాతమవుతుంటారని, కొంతమంది మోసానికి కూడా గురవుతున్నారని ఆయన చెప్పారు. నామమాత్రపు రుసుముతో విద్యార్థినీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా ఖాజా గెలుపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ముతవల్లి కోటాలో శనివారం డైరెక్టర్ పదవికి నిర్వహించిన ఎన్నికలలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంకు చెందిన షేక్ ఖాజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ డైరెక్టర్ పదవికి ముగ్గురు పోటీ పడగా షేక్ ఖాజా అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అనంతపురంకు చెందిన షేక్ షకీల్ 17 ఓట్లు, మంగళగిరి అంజుమన్ ప్రెసిడెంట్ షేక్ అక్రం 7 ఓట్లు రాగా, విజయవాడకు చెందిన షేక్ ఖాజా 200 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా ఘన విజయం సాధించిన షేక్ ఖాజాను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అభినందించారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాను కలిసి షేక్ ఖాజా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఎన్నికలలో మా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన షేక్ ఖాజా గెలుపొందడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శాసన మండలి సభ్యులు ఎం.డి. రుహుల్లా, హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ వాజిద్ ఖాన్, కార్పొరేటర్లు ఇర్ఫాన్, అర్షద్ ఆకిబ్, కో– అప్షన్ సభ్యులు సయ్యద్ అలీం, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు పల్లపోతు మురళి కష్ణ (కొండపల్లి బుజ్జి), జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్‌ను అడ్డుకున్న పోలీసులు

పవన్‌కళ్యాణ్‌ను అడ్డుకున్న పోలీసులు

చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో రోడ్డుమార్గాన విజయవాడ వస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను శనివారం అర్థరాత్రి పోలీసులు జగ్గయ్యపేట వద్ద జాతీయ రహదారిపై అడ్డుకున్నారు. దీంతో ఆయన రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

పవన్‌కళ్యాణ్‌ను అడ్డుకున్న పోలీసులు

మొదటిపేజీ తరువాయి

నందిగామలో నిరసన...

తీవ్ర ఉద్రిక్తత

దహనం చేశారు. అక్కడ నుండి కార్యకర్తలు ర్యాలీగా నినాదాలు చేస్తూ ముందుకు సాగడంతో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. స్టేషన్ వద్దా సిఎం చిత్ర పటాన్ని దహనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో పోలీసులకు, టిడిపి నాయకుల మధ్య తోపులాట జరిగింది. నేతల వద్ద ఉన్న చిత్రపటాన్ని పోలీసులు లాగేసుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రికత్త ఏర్పడింది.వ వీరులపాడులో ఆందోళన చేస్తున్న టిడిపి నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రెడ్డిగూడెంలో నిరసన తెలిపా రు. గంపలగూడెంలో నిరసన తెలిపి దుకా ణాలను మూయిం చారు. ముందుగా పోలీసులు ముఖ్య నాయకులను అరెస్టు చేశారు. నందిగామలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య తన ఇంట్లోనే దీక్షకు దిగారు. ఆమెతోపాటు పలువురు నేతలను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. అనంతరం సౌమ్యను అరెస్ట్ చేసి వీరులపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మునగచర్ల, అంబారుపేట క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకోలు చేశారు. దీంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. రామిరెడ్డిపల్లిలో నిరసన తెలిపారు. సిఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. గుడ్లవల్లేరులో ఆందోళన చేస్తున్న టిడిపి నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. హైదరాబాదు నుంచి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన టిడిపి ఎంఎల్ఎ అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవితోపాటు పలువురు టిడిపి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకెళ్లారు. గన్నవరంలో పలువురు నిరసనకు దిగారు. చల్లపల్లిలో నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించారు. కోడూరులో నల్ల రిబ్బలను కొట్టుకుని ర్యాలీగా వెళుతున్న టిడిపి నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, ఆ పార్టీ నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చంద్రబాబు అరెస్టును మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ ఎంపి, పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ రావు ఖండించారు. మచిలీపట్నంలో కొనకళ్ల నారాయణరావుతోపాటు15 మందిని ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. బందరులోని పార్టీ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. అవనిగడ్డలోనూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. అవనిగడ్డంలో మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌ను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. ఉయ్యూరులో నేతలను ముందస్తుగా అరెస్టు చేశారు. ఇంకా మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, వత్సవాయిల్లో నిరసన తెలిపారు. ఆయా ప్రాంతాల్లో సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

విజయవాడ బస్టాండ్‌లో ప్రయాణికులు

ఆర్‌టిసి బస్సులు నిలిపివేత

తరబడి వేచి ఉన్నారు. టికెట్లు రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణీకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు. దీంతో అధికారులు కొంతమందికి డబ్బులు తిరిగి ఇచ్చేశారు. పోలీసు, ఆర్టీసీ ఉన్నతాధికారుల సూచనల మేరకు జిల్లా ప్రజారవాణా అధికారి (ఆర్ఎం) ఎంవై దానం, పిఎన్ బస్‌స్టేషన్ డిప్యూటీ సిటీఎం బషీర్ అహ్మద్ తదితర అధికారుల పర్యవేక్షణలో ఉదయం 10.10 గంటలకు యదావిధిగా ఆయా రూట్లకు సర్వీసులను నడిపారు. అయితే విజయవాడ నగరంలో పోలీసు కమిషనర్ సూచనల మేరకు మధ్యాహ్నం 1 గంట తర్వాతే సిటీ సర్వీసులను పునరుద్ధరించారు. అయితే శనివారం రాత్రి మళ్లీ ఆర్‌టిసి సర్వీసులను రద్దు చేశారు. డిఎస్‌పి దేవదాసన్, ఇతర అధికారులు, ఆర్టీసీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

సనాతన ధర్మం ముసుగులో విద్వేషాలను రగిల్చేవారిని అడ్డుకోవాలి

దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కాషాయ మూకలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు లౌకిక, అభ్యుదయ, ప్రజాతంత్ర వాదులు మరింత ఐక్యంగా ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ చర్చాగోష్టిలో జనసాహితీ రాష్ట్ర అధ్యక్షులు దివికుమార్, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కె పోలారి, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ, విసికె పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంజి రామారావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎంవి సుధాకర్, జనజాగతి సేన జిల్లా అధ్యక్షులు కాసాని గణేష్, రెల్లి సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సీలం నాగేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి కొసనం రాము, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డివి రాజు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం బాధ్యులు ఆర్ రవీంద్ర, కెవిపిఎస్ నాయకులు చింతల శ్రీనివాస్, కె మోజెస్, జి అరుణ తదితరులు పాల్గొన్నారు.

గుణదల మేరీమాత శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం

ప్రాంగణంలో ఊరేగించారు. ఈసందర్భంగా బిషప్ జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్_ంగా మరియమాత కోట్లాది మందితో నిష్కళంక మాతగా నీ ం ా జ ఎ ా ల ు అందుకుంటోందన్నారు. గుణదల లూర్థుమాత శతాబ్ధి ఉత్సవాలు చరిత్ర పుట ల్లో నిలిచిపోతాయ న్నారు. దేశవ్యాప్తంగా లూర్థుమాత ప్రాచుర్యం పొందిందన్నారు. ఈ 100 సంవత్సరాల పుణ్యక్షేత్రానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. ఈసందర్భంగా పుణ్యక్షేత్ర శతాబ్ధి చరిత్ర సావనీర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం ని ర్వ హి ం చా ర ు . ఈకార్యక్రమంలో సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, ఫాదర్ దామాల విజయకుమార్, ఫాదర్ పసల తోమస్, ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ మెరుగుమాల చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 180/2012

బిట్వీన్:
మెల్లబోయిన సంపూర్ణమ్మ ....వాది
అండ్
గౌరిపర్తి సత్యనారాయణ మరియు 28 మంది
... ప్రతివాదులు

టు
డి–28 : దిమ్మట భవాని, భర్త : రాజు, హిందూ, వయస్సు 29 సం॥లు, ప్రైవేటు ఉద్యోగం, ఆర్/ఓ, లైన్ నెంబర్–1, 3/1, ప్రసాదంపాడు, పురుషోత్తం నగర్, విజయవాడ మండలం. ... **డి–28**

పై నెంబరు దావాలోని 28వ ప్రతివాదికి దావా సమన్లు అమలు నిమిత్తం పై కోర్టులో ది. 14–9–2023వ తేదీ ఉదయం 10–30 గం.లకు వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరు స్వయంగా గాని, లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరయి ఆక్షేపణ వున్నయెడల తెలియజేసుకోవలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడునని తెలియేయటమైనది.

(బై కోర్టు ఆర్డర్)
మెరుగుమాల శ్రీనివాసరావు,
గుడివాడ **అడ్వకేటు,గుడివాడ.**
తేది : 9–9–2023 సెల్ : **99630 49564.**

ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సంబంధంలేని ఎఫ్ఐఆర్ కాపీలో పేరు లేని చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం తగదన్నారు. రాజ్యాంగ హక్కులను ఉల్లగించి పాలన చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

కొనకళ్ళ నారాయణ తో పాటు మరో పదిహేను మంది ముందస్తు అరెస్ట్

చంద్రబాబు నాయుడు అరెస్టు నేపద్యంలో నగరంలో ఎటువంటి సంఘటనలు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా మాజీ ఎంపీ టీడీపీ కృష్ణా జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు తో పాటు మరో15 మందిని ముందస్తు అరెస్టు చేసి మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. అరెస్ట్ అయిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు, పార్టీ రూరల్ అధ్యక్షులు కుంచె నాని, బత్తిన దాస్,పి వి.ఫణి కుమార్, బచ్చుల బోస్ తదితరులు ఉన్నారు.

నిలిచిన ఆర్టీసి బస్సులు : ప్రయాణికుల ఇబ్బందులు

చంద్రబాబు అరెస్ట్ నేపద్యంలో ముందస్తు చర్యల్లో బాగంగా తెల్లవారు జాము నుండి ఆర్ టి సి బస్సులు నిలిపివేశారు. దీంతో అత్యవసర పనులపై బయట ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు,ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.తెదేపా నాయకులను, శ్రేణులను అదుపులోకి తీసుకున్న అనంతరం అనగా ఉదయం 9 గంటల తర్వాత బస్సులు యదావిధిగా నడిపారు ఆర్టీసి అధికారులు.

తెదేపా శ్రేణుల నిరసన

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ కొల్లు రవీంద్ర ఆదేసానుసారం తెదేపా శ్రేణుల స్థానిక నియోజక వర్గ కార్యాలయంలో నిరసనకు దిగారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్లు సమతా కీర్తి, యశ్వంత్, పలువురు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నవరం స్టేషన్లో టిడిపి ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-గన్నవరం : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో హైదరాబాదు నుంచి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గన్నవరం స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ.. సంబంధంలేని ఎఫ్ఐఆర్ కాపీలో పేరు లేని చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడాన్న ఉద్దేశపూర్వకంగా చేసిన అరెస్టుగా ఒక ఉన్మాది చర్యగా మేము భావిస్తున్నామ న్నారు. రాజ్యంగ హక్కులను ఉల్లగించి పాలన చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు

గన్నవరం ఆర్టీసీ డిపో నుండి బస్సులు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామాల నుంచి గన్నవరం టౌన్ కు వచ్చే వారి పరిస్థితి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చింది. ఇదే అతనుగా భావించిన కొంతమంది అదనంగా డబ్బులు వసూలు చేయడంతో జనాల తీవ్ర ఇబ్బంది పడ్డారు.చంద్ర బాబు అరెస్ట్ నేపద్యంలో ముందస్తు చర్యలు నేపద్యంలో బాగంగా తెల్లవారుజాము నుండి ఆర్టిసి బస్సులు నిలిపివేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ పార్టీ అదేసాను సారం తెదేపా శ్రేణుల స్థానిక వెంకటేశ్వర థియేటర్ సెంటర్ లో నిరసనకు దిగారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు. సీఐ కనకారావు అందరిని పంపేశారు.

పైశాచిక ఆనందం కోసమే చంద్రబాబు అరెస్ట్ :బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తన పైశాచిక ఆనందం కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయించారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసిన సందర్భంగా పోలీసులు బుద్ధ ప్రసాద్ ను కూడా హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ ఇది చీకటి రోజు అని ఎఫ్ ఐ ఆర్ లు పేరు లేకుండా కనీసం ఏ కేసు చెప్పకుండా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. రెండు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిన స్కిల్ డెవలప్మెంట్లు అవినీతి జరిగిపోయింది అంటూ ఐదేళ్లుగా దుష్ప్రచారం చేస్తున్న వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లలో నిరూపించలేక అధికారులను వేధించి చంద్రబాబుకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సష్టించే కుట్రలు చేశారన్నారు.

డిపోలకు ఆర్‌టిసి బస్సులు పరిమితం

చంద్రబాబు నాయుడును పోలీసులు అరెస్టు చేయడంతో ముందు జాగ్రత్తగా పోలీసులు ఆదేశాల మేరకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులను డిపోలకే పరిమితం చేశారు. దీనితో అవనిగడ్డలో శనివారం ఉదయం కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. **ప్రజాశక్తి ఉయ్యూరు** : ఉయ్యూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులను ముందస్తుగానే హౌస్ అరెస్ట్ చేశారు. శనివారం గండిగుంట బైపాస్ జాతీయ రహదారి వద్ద నిరసన చేస్తున్న కార్యకర్తలను తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి అదుపులోకి తీసుకుని రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు అయిన వారిలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు వై కుటుంబరావు ఉయ్యూరు పట్టణ అధ్యక్షుడు గుర్నాథరావు పరిమి భాస్కర్ కుమార్ అజ్మతుల్లా రాజులపాటి ఫణి జంపన వీర శ్రీనివాస్ కోడి హరీష్ గోలి వసంత కుమార్ తదితరులు ఉన్నారు. ఇంటి వద్ద మోహరించారు.అలాగే ఉయ్యూరు రెవిన్యూ డివిజనల్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందని డివిజనల్ పరిధిలో ఏడు మండలాలకు విస్తరించిన పోలీస్ ఇతర శాఖల అధికారుల అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. శనివారం నుండి ఈనెల 15 వరకు 144 సెక్షన్ కొనసాగుతుందని తెలిపిన ఉయ్యూరు ఆర్డీవో జయకుమార్ గన్నవరం డిఎస్పి గుడివాడ డివిజన్ పరిధిలోని మరికొన్ని సర్కిల్ కు ఉత్తర్వులు అమలు అవుతాయని పేర్కొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో స్థానిక ప్రధాన కూడలి తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీటీసీ సభ్యులు మాలంపాటి శ్రీనివాసరావు, కొడాలి స్వప్న,స్థానిక సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, వైస్ ఎంపీపీ మండల శాఖ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగు యువత నాయకులు మూల శివ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : టిడిపి నాయకులు నల్ల రెబ్బలను కొట్టుకుని కోడూరు ప్రధాన సెంటర్ కు ర్యాలీగా బయలుదేరారు. ప్రధాన సెంటర్కు వెళుతున్న టిడిపి నేతలు స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి నేతల మధ్య పోలీసులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. 144 సెక్షన్ అమల్లో ఉందని ఎటువంటి ర్యాలీ నిర్వహించిన పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ హెచ్చరించడంతో ఉద్దేక్తవతరణ నెలకొంది. కొద్దిసేపటి తర్వాత టిడిపి నేతలు వెనుతిరిగారు. స్థానిక పోలీసులు కోడూరు మండలం మాజీ జెడ్పిటిసి బండే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : తోట్లవల్లూరులో టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నీ మీద గ్రామాల నుంచి టీడీపీ సైనికులు తోట్లవల్లూరు గ్రామానికి చేరుకుని ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తీవ్ర ఆందోళన జరిపారు. పమిడిముక్కల సిఐ చలపతి సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులను అదుపులోకి తీసుకుని పదిమందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తోట్లవల్లూరులో...

బందరులో కొనకళ్లను అరెస్టు చేసిన పోలీసులు

లోక్ అదాలత్‌లో13,511 కేసులు పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కార్య నిర్వాహక అధ్యక్షులు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఎ.వి. శేషసాయి ఆదేశానుసారం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్ లలో 13,511 కేసుల పరిష్కారించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ అరుణ సారిక తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 42 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి 13,511 కేసులు రాజీ ద్వారా పరిష్కారము చేయగా వీటిలో 06 బెంచ్ లను మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో 12,819 క్రిమినల్ కేసులు, 224 సివిల్ కేసులు, 143 చెక్ బౌన్స్ కేసులు పరిష్కారం కాగా 68 మోటార్ వాహన ప్రమాద క్లెయిమ్‌లకుగాను రూ. 3,22,25,000లు నష్ట పరిహారంగా ఇచ్చుటకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయన్నారు. 257. ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించి అవార్డులు జారీచేశామన్నారు. మచిలీపట్నం కోర్టులలో 2082 కేసులు, విజయవాడ కోర్టులలో 3037 కేసులు, గుడి వాడ కోర్టులలో 630 కేసులు, నందిగామ కోర్టులలో 1056 కేసులు, నూజివీడు కోర్టులలో 1300 కేసులు, మైలవరం కోర్టులలో 192 కేసులు, జగ్గయ్యేఎట కోర్టులలో 783 కేసులు, బంటుమిల్లి కోర్టులలో 516 కేసులు, కైకలూరు కోర్టులలో 1022 కేసులు, తిరువూరు కోర్టులలో 345 కేసులు, గన్నవరం కోర్టులలో 988 కేసులు, అవనిగడ్డ కోర్టులలో 498 కేసులు, మొవ్వ కోర్టులలో 727, ఉయ్యూరు కోర్టులలో 335 కేసులు పరిష్కరించినట్లు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. రామ కష్ణయ్య తెలిపారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో వారి వారి తగాధాలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకున్నారన్నారు.

నేడు జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్

ప్రజాశక్తి - గుడివాడ : ది గుడివాడ క్లబ్(ఆఫీసర్స్‌క్లబ్) వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ ఉపాధ్యక్షుడు గుత్తా నాని, కార్యదర్శి చింతపల్లి రాంప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక గుడివాడ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ది గుడివాడ క్లబ్ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటే శ్వరరావు (నాని) ప్రారంభించడం జరు గుతుందన్నారు. అనంతరం 15 మంది సీనియర్ సభ్యులను సత్కరిం చడం, టోర్నమెంట్‌లో విజేతలకు క్యాష్ అవార్డుతో సత్కరించడం జరుగుతుందన్నారు. క్లబ్ ట్రెజరీ అడపా జగదీష్ (పండు), సభ్యులు పల్లపోతు

12న మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్డిసి) ఆధ్వర్యంలో గుడివాడలోని కెబిఆర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల12 వ తేదీ 3 ప్రముఖ కంపెనీలతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపిఎస్ఎస్డిసి జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి సీపాన శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మినీ జాబ్ మేళా లో హెటురో ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, డిమార్ట్, వరుణ్ మోటార్స్ కంపెనీలు పాల్గొంటాయి అన్నారు. వయస్సు 18 నుండి 30 ఏళ్ళు, 10వ తరగతి, ఇంటర్, ఏదైన డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలకు బయోడేటా, సరిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ కార్డ్ కాపీలతో హాజరు కావాలని చెప్పారు. ఇంటర్వ్యూలలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ 10 వేలు నుండి అనుభవాన్ని బట్టి రూ 35 వేలు వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా %షష.ఖజూంం-నష.ఱఅ% వెబ్సైట్ నందు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

మందులు అందిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఆరోగ్యమే మహాభాగ్యం అని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య సేవలను కూచిపూడి సంజీవని హాస్పిటల్ ద్వారా అందజేస్తున్నామని చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణకుమారి అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని చోరగుడి గ్రామంలో ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూచిపూడి పరిసర గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న సిలికాన్ సంజీవని హాస్పిటల్ వారి సిబ్బందిని ఆమె అభినందించారు. ఆరోగ్యం కొరకు ఆరోగ్య సూత్రాలు పాటించాలని, వ్యాధులు వచ్చిన వెంటనే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గ్రామాభివద్ధి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కందిమల్ల సుబ్రహ్మణ్యం, కూచిపూడి సంజీవని హాస్పిటల్ సిబ్బంది, జనరల్ సర్జన్ పథ్వి గణేష్, గైనకాలజిస్ట్ తాత నీలిమ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ అందజేస్తున్న నక్క గాంధీ తదితరులు

నూతన పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం వీరవల్లి పిఏసిఎస్ మండపంలో వీరవల్లి రంగన్నగూడెం కోడూరుపాడు గ్రామాలకు సంబంధించి సుమారు 52 మందికి నూతనంగా మంజూరైన పెన్షన్‌ను అందించారు. ఈ సందర్భంగా నాటక అకాడమీ డైరెక్టర్ నక్క గాంధీ మాట్లాడుతూ పింఛన్లు, సంక్షేమ పథకాలు పంపిణీ లో పార్టీలు చూడలేదు, రాజకీయాలు చేయలేదని అన్నారు. ఏ పార్టీ అయిన అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛను వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై నగేష్, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని వీరవల్లి సర్పంచ్ పిల్ల అనిత, గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడేబోయినబాబి, పిఏసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి తెరిసా, ఆత్మూరి బాలాజీ పాల్గొన్నారు.అలాగే పెరికీడు గ్రామ పంచాయతీలో శనివారం అర్హత ప్రామాణికంగా ప్రభుత్వ ఆదేశాలతో సెప్టెంబర్ నెల నుండి పెరికీడు గ్రామంలో 5 గురికి మంజూరు చేసిన పెన్షన్లను ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

అల్తాఫ్ బాబాను పరామర్శించిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సూఫీ మత గురువులు, హజ్రత్ సయ్యద్ షాబుఖారీ నిత్య అన్నదాన లంగర్ ఖానా నిర్వాహకులు అల్తాఫ్ బాబా తండ్రి ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని, తల్లి ముంతాజ్ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ భాష నాడు అల్తాఫ్ బాబా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంటవెంటనే తల్లిదండ్రులను కోల్పోవడం దురదష్టకరమని వారి కుటుంబ సభ్యులకు అల్లా మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలాని కుమారులు ముక్తర్ అలీ, తారూఖ్, మనవడు షంస్ తబరేజ్, ఇతర జిల్లాని కుటుంబ సభ్యులు, వివిధ దర్గా ల పీఠాధిపతులు, ముస్లిం మత పెద్దలు, ముతవల్లి లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన జగదీశ్వరి

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన చంద్రాల ఉపాధ్యాయిని

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో వివిధ విభాగాల్లో మండలంలోని చంద్రాల జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో బి జగదీశ్వరి దేవి 40 ప్లస్ విభాగంలో హై జంపులో, ద్వితీయ, డిస్కస్ త్రోలో తృతీ య స్థానం సాధించారు. నవంబర్లో ఢిల్లీలో నిర్వహించే జాతీ య స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. జగదీశ్వరిదేవిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఎంఇఒ పుష్పలతకు సన్మానం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండల పరిషత్ విద్యాశాఖ అధికారి సిహెచ్.పుష్పలత శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. పుష్పలతను ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, కుంచెం లక్ష్మీనారాయణ, గడ్డం లక్ష్మీనారాయణ ఎపిటిటిఎఫ్ నాయకులు షేక్. మౌలాలి, ఎస్టియు నాయకులు చింత వెంకటేశ్వరరావు, ఎస్కె .జిలాని, కె. వంశీ, అభినందనలు తెలియజేశారు.

345 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన మెగాలోక్ అదాలత్‌లో 345 కేసులు పరిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు, ప్రధానకార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి తెలిపారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.మోతీలాల్ నాయ క్ అధ్యక్షతన జరిగిన లోక అదాలత్‌లో సివిల్ 16, క్రిమినల్ 316, డివిసి 1, ప్రీ లిటిగేషన్ 12, మొత్తం 345 కేసులలో కక్షిధారులు రాజీ చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిపి షేక్ బడేమియా, న్యాయవాదులు రాంమోహనరాజు, రేగళ్ల మోహనరెడ్డి, దారా మాధవరావు, రాజవరపుశ్రీనివాసరావు, చింతల వెంకట రెడ్డి, నాగుబండి రామకష్ణ, అత్తులూరు శ్రీనివాసరావు, గౌస్, ఆనంద్ స్వరూప్, సుభాని, జీవన్ బాబు, లక్ష్మన్, రాము, రాంబాబు, రామారావు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కిశోర బాలికల్లో రక్తహీనత

పౌష్టికాహారం నాస్తి

వీక్షణం

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎనిమియా ముక్త భారత్ నినాదానికీ, క్షేత్రస్థాయి పరిస్థితులకూ పొంతన కుదరడం లేదు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు పేద, మధ్యతరగతి కుటుంబాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల్లో అత్యధికులకు పౌష్టికాహారం అందడం లేదు. కౌమారదశలోని కిశోర బాలికల్లో అత్యధికులు రక్తహీనత బారిన పడుతున్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్‌బికెఎస్)లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు నిర్వహిస్తున్న రక్త పరీక్షల్లో ఈ విషయాలు తేటతెల్లం అవుతున్నాయి. ఆర్‌బిఎస్‌కెలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న కౌమార దశలోని కిశోర బాలికలకు పిరియాడికల్‌గా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. 2022 డిసెంబర్ వరకు కృష్ణాజిల్లాలో 33 వేల మంది కిశోరబాలికలకు రక్త పరీక్షలు నిర్వహించగా 26,070 మందిలో రక్తహీనత ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. రక్తహీనత ఉన్న విద్యార్థులను మూడు కేటగిరీలుగా విభజించింది. హిమోగ్లోబిన్ 8 నుంచి 10 మిల్లీ గ్రాములలోపు మోడరేట్ ఎనిమిక్‌గా, 11 నుంచి 11.9 మిల్లీ గ్రాముల వరకు మైల్డ్ ఎనిమిక్ (రక్తహీనత)గా, 8 శాతంకన్నా తక్కువ ఉంటే సివియర్ ఎనిమిక్‌గా నిర్ధారించారు. విద్యార్థినిలకు పౌష్టిహాకారం అందకే ఈ పరిస్థితి ఏర్పడిందని నిర్ధారించింది. ఈ క్రమంలోనే రక్తహీనతతో బాధపడే బాలికలకు రెండు పూట్లా ఐరన్ మాత్రలు అందిస్తున్నారు. ఏప్రిల్, మేలో జరిగిన పరీక్షల్లోనూ 15,840 మందిలో ఇంకా రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. గత డిసెంబర్‌తో పోలిస్తే 31 శాతం తగ్గినా ఇంకా 48 శాతం మంది బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో పోషకాలున్న కూరగాయలు, పప్పులు, కోడి గుడ్లు, ఆకు కూరలు ఆహారంలో తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చు. అయితే కిలో కందిపప్పు మార్కెట్లో రూ.175 నుంచి రూ.200 వరకు అమ్ముతున్నారు. కోడిగుడ్డుకు ఐదారు రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. కూరగాయల ధరలు స్థిరంగా ఉండటం లేదు. రెక్కాడితేగానీ డొక్కాడని పేద, మధ్య తరగతి కుటుంబాల్లో పౌష్టికాహార వినియోగం భారంగా మారింది. పచ్చడి మెతుకులతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. 'జగనన్న గోరుముద్ద'లో భాగంగా పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న మోనూ ధరలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచడంలేదు. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి రోజుకు రూ.8.60, ఒకటి నుంచి ఐదు వరకు చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5.60 మాత్రమే ప్రభుత్వం మిడ్‌డే మీల్స్ కార్మికులకు చెల్లిస్తోంది. అలాగే 10 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన కౌమార దశలో ఉన్న బాలికలకు సంపూర్ణ పోషణ అందించడం ద్వారా రక్తహీనతను పూర్తిగా నివారించవచ్చు. ఈ నేపథ్యంలో రక్తహీనత నివారణకు పలు చర్యలు చేపట్టాల్సి ఉంది. 15 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగిన గర్భిణులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు నిర్వహించాలి. గర్భం దాల్చిన వెంటనే రిజిస్ట్రేషన్ చేయడం, ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ తదితర పరీక్షలు నిర్వహించడం ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చు. పాఠశాలల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలను పెంచాల్సిన అవసరం ఉంది. ఇందుకు వైద్య ఆరోగ్య, మహిళాభివృద్ధి శిశ సంక్షేమ శాఖల మధ్య సమన్వయం పెరగాల్సిన అవసరం ఉంది.

- డిఎస్ఆర్‌వి.ప్రసాద్

విద్యారంగ సమస్యలపై సైకిల్ యాత్ర

సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు

జి.కొండూరు : ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర మూడో రోజు ఎస్సి హాస్టల్, జి.కొండూరు సెంటర్‌లో సభ నిర్వహించారు. ఈ యాత్ర విద్యార్థులు సమస్యలు తెలుసుకొనేందుకు ఆ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా విద్యారంగ అభివద్ధికై ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, తెలిపారు. జి.కొండూరు మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్రను వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. విద్యార్థులను సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్రలో భాగంగా జిల్లాలో 7 నియోజకవర్గాల్లోని 10 రోజులు పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లో సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారం కోసం సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. 16వ తేదీ విజయవాడలో ఈ యాత్ర ముగుస్తుందన్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు సొంత బిల్డింగులు నిర్మించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని, కొత్తగా మంజూరు చేసిన జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, డిగ్రీలో తీసుకొచ్చిన హానర్స్, మేజర్ - మైనర్ సబ్జెక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, జిల్లాలో గ్రామాలకు వెళ్లే బడి బస్సుల సంఖ్య పెంచాలని, జిల్లాలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని, పి.జి లో తీసుకొచ్చిన జీవో నెంబర్ 77 ను రద్దు చేసి, విద్యా దీవెన అమలు చేయాలని, ప్రభుత్వ స్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, తదితర డిమాండ్లతో ఈ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఎస్. కె జాహిదా, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ నాయక్, మన్మధ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కుమారస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాధవ్, రిజ్వాన్,జి.కొండూరు సిఐటియు మండల కార్యదర్శి బాలకష్ణ, రైతు సంగం మండల కార్యదర్శి శ్రీనువాసురావు, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగి గేదె మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కెమికల్ ఫ్యాక్టరీ నుండి విడుదలైన నీటిని తాగి పాడి గేదె మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని షేర్ మహమ్మద్ పేట సాయి నగర్ గ్రామానికి చెందిన శ్యామల రాంబాబు రెండు గేదెలతో జీవనోపాధి పొందుతున్నాడు శుక్రవారం రెండు గేదెలు ఆటోనగర్లో మేతకు వెళ్ళగా ఆ ప్రాంతంలో గల కెమికల్ ఫ్యాక్టరీ నీళు తాగి ఒక గేదె మత్యువాత పడిందని గేదెకు నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని శనివారం బాధితులు రాంబాబు చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో, పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో డి.టి నాగరాజులకు వినతి పత్రం అందజేశారు.

శ్రీవేణుగోపాలస్వామి రథోత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ కష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి కొత్తపేటలోని శ్రీ సత్యభామ రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో పూజలు, రథోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు, కార్య దర్శి మురపాల దుర్గారావు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రథోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

గోవా జాతీయ అథ్లెటిక్స్‌కు అడ్‌హక్ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గోవా రాష్ట్రంలో జరిగే 37వ జాతీయ క్రీడలకు ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు అడ్‌హక్ కమిటీని వేసినట్లు రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.కె. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఏపీఏఏ జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్న ఆకుల హైమా పదవీ కాలం గత ఏడాది డిసెంబరులోనే ముగిసిందని, పొడిగింపు గడువు కూడా ఆరు నెలలు పూర్తయినందున తమకు ఉన్న అధికారంతో నూతన అడ్‌హక్ కమిటీవేసినట్లు శాప్ విసీ ఎండికి రాత పూర్వకంగా అడ్‌హక్ కమిటీ వివరాలను తెలియచేసినట్లు తెలిపారు. అడ్‌హక్ కమిటీ చైర్మన్ ఎం.వీ మాణిక్యాలు (ఒలంపియన్), కన్వీనర్‌గా డివిఎన్వి వినాయక ప్రసాద్ (శాయ్ అథ్లెటిక్ కోచ్) సభ్యులుగా కె.కొండలరావు (రిటైర్డు శాయ్ కోచ్), వై.వి. శివకుమార్ (ఎపిఒఎ ఇసి సభ్యులు), పి.పద్మజబాల (ఉమెన్ కన్వీనర్)లుగా వ్యవహరిస్తారని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో అథ్లెట్స్‌ను జాతీయ క్రీడలకు తీసుకువెళతారని తెలిపారు.

అసలు బిల్లు కన్నా సర్దుబాటు బాదుడు ఎక్కువ

కరెంటు బిల్లులను కార్పొరేటర్ సత్యబాబుకు చూపుతున్న మహిళలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సామాన్య ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల సర్దుబాటు ఛార్జీల పేరుతో దారిదోపిడీ చేయడం ఆపాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కార్పొరేటర్ బి.సత్య బాబు డిమాండ్ చేశారు. శనివారం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు క్వారీ ప్రాంతం పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలు విద్యుత్తు ఛార్జీల భారాలపై గగ్గోలు పెట్టారు. రూ.495 అసలు కరెంట్ బిల్లుకి రూ.2,175 సర్దుబాటు చార్జీల పేరుతో అధికంగా వసూలు చేయటం బాధాకరమన్నారు. 2021 ఛార్జీల పేరుతో దారి దోపిడీ చేయడం అన్యాయమన్నారు. ప్రతి కరెంటు బిల్లుపై రూ.200ల నుండి వేలాది రూపాయలు ఈ సర్దుబాటు భారాలు ప్రతి నెల విద్యుత్ వినియోగదారులపై మోడీ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు అన్యాయంగా వసూలు చేయడం వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆదానీ, అంబానీ లాభాల కోసం స్మార్ట్ మీటర్ల విధానాన్ని విద్యుత్ ఛార్జీల బారాలని సామాన్యులపై వేస్తూ పెత్తందారులపై పోరాటం ముఖ్యమంత్రి ప్రగల్బాలు ఆపాలని తెలిపారు. ఈ పర్యటనలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి డివిజన్ కార్పొరేటర్ బి సత్యబాబు, నగర కమిటీ సభ్యులు పి. రాజు, వి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఊర చెరువుకు ప్రధాన వాటర్ సప్లై ఛానల్‌కు కారణమైన ఎర్రకాలువ, వేపల వాగు పూడికతీత పనులను శనివారం రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఊర చెరువుకు ప్రధాన వాటర్ సప్లై ఛానల్ అయిన వేపల వాగు, ఎర్ర కాలువలలో తూటు కాడ గుర్రపు డెక్క యథేచ్ఛవగా పెరిగిపోవడంతో నీటి సరఫరాకు ఆటంకం కలగడంతో సమస్యను గుర్తించామన్నారు. ఇరిగేషన్ శాఖ నిధులతో 40 లక్షల రూపాయల వ్యయంతో యుద్ధ ప్రాతిపదికన పనులను చేపట్టినట్లు తెలిపారు. రైతుబజార్ పక్కనుండి ఉన్న ఎర్రకాలువ చుట్టూ ఒక ప్రహరీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.